
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


18 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

బుధవారం 20 నవంబరు 2024


# కళాయాత్ర వాహనాలను ప్రారంభించిన

## రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్



- ఆరోగ్య శ్రీ అమలు
- 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- 500 కు గ్యాస్ కనెక్షన్
- 110 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్ ప్రయాణం
- 3720 కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణం



- ప్రజాపాలన లో చేపట్టిన కార్యక్రమాలపై అవగాహన
- గ్రామ గ్రామాన ప్రచారం
- ప్రజలందరినీ చైతన్య పరచాలి
- అణచి వేత,నియంతృత్వం లేని పాలన
- ప్రశ్నించే స్వేచ్ఛా ఉంది
- 40 శాతం మెస్ చార్జీల పెంపు

మిగతా 4లో

## ప్రజా పాలన కళాయాత్ర ప్రారంభం

జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించిన

: కలెక్టర్ రాహుల్ రాజ్



మిగతా 5లో

## దివ్యాంగులు తమ వైకల్య స్థితికి కృంగిపోవద్దు

: కలెక్టర్ క్రాంతి వల్లూరు



మిగతా 5లో

## యువత డయాబెటిస్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

: జిల్లా ట్రైని కలెక్టర్ మనోజ్



మిగతా 8లో

## గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువకు రైతులు సహకరించాలి : రెవిన్యూ డివిజనల్ అధికారి రామ్మూర్తి



కోహెడమేజర్ న్యూస్ :గౌరవెల్లి ప్రాజెక్టు కింద కాలువ నిర్మాణ పనులకు భూములు కోల్పోతున్న రైతులు ప్రభుత్వానికి సహకరించాలని హుస్నాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మూర్తి అన్నారు. మంగళవారం మండలంలోని కూరెళ్ళ గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేసి గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువను ఉద్దేశించి రైతులకు అవగాహన కల్పించారు. రైతుల బావులు, బోరు బావులు, చెట్లు, తదితర వాటికీ ప్రత్యేక పరిహారం అందిస్తామన్నారు. ప్రాజెక్టు ముంపు బాధితులకు ఎలాగైతే పరిహారం అందిందో అదే విధంగా కాల్వతో భూమి కోల్పోయిన రైతులకు ఇప్పటి మార్కెట్ రేటు విలువకు మూడిరతలు ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. అలాగే రైతుల నుండి సలహాలు సూచనలు అడిగి తెలుసుకున్నారు. మరో రెండు లేదా మూడుసార్లు గ్రామ సభ్యులు ఏర్పాటు చేస్తామన్నారు. రైతులకు ఎలాంటి సందేహాలు సమస్యలు ఉన్న ఆఫీసులో కానీ నేరుగా కానీ కలవవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జీ తహాశీల్దార్ దెవేంద్ర, భూసేకరణ నాయబ్ తహాశీల్దార్ అరవింద్, గిర్దావర్ ఎల్లయ్య, ఇరిగేషన్ ఇఇ రమేష్, డీఈ రేష్మ, రెవెన్యూ అధికారులు, పోలీసులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన మాకు న్యాయం చేయండి



గజ్వేల్ మేజర్ న్యూస్: కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామస్తులు ఎమ్మార్వో కు వినతి పత్రం అందించారు.. కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామమైన తమకు ప్యాకేజీలు డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు రాలేదని మంగళవారం ములుగు ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందించారు వారు మాట్లాడుతూ గ్రామంలో అనర్హులైన చాలామందికి ప్యాకేజీలు ఇల్లులు ఇచ్చారని అర్హులమైన మాకు ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మమ్మల్ని ప్రభుత్వం గుర్తించడం లేదని గ్రామంలోని పెద్ద మనుషులు వారికి సంబంధించిన వారికి మాత్రమే ప్యాకేజీలు ఇల్లులు ఇప్పిస్తున్నారని వారు అన్నారు న్యాయబద్ధంగా మేము పోరాడుతున్నామని మాకు కచ్చితంగా మాకు రావాల్సిన ప్యాకేజీలు ప్రభుత్వం అందించాలని వేడుకున్నారు. గ్రామం కాళీ చేసే సమయంలో అధికారుల మాటలు విని మేము కాళీ చేశామని అయినా కూడా మమ్మల్ని ఇప్పుడు గుర్తించడం లేదని వారు అన్నారు గ్రామంలోని పెద్దమనుషులు మాకు కొండపోచమ్మసాగర్లో ముంచారని బాధితులు వాపోయారు ఇప్పటికైనా మాకు న్యాయబద్ధంగా ప్యాకేజీలు ఇప్పించాలని ఎమ్మార్వో తో గోడు వెళ్లబుచ్చుకున్నారు దపై అధికారుల దృష్టికి తీసుకెళ్తా - ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ మీకు న్యాయంగా రావలసిన ప్యాకేజీలు ఇప్పిస్తామని ఈ విషయమై పై అధికారులతో మాట్లాడుతానని అన్నారు. నేను కూడా రైతు కుటుంబం నుంచి వచ్చానని మీ బాధలు మాకు తెలుసు అని గ్రామంలో ఉంటున్న ప్రతి ఒక్కరికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పిస్తామని ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డి అన్నారు

# గిరిజనులకు అండగా చలో లగచర్ల

### - మా హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం- గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు వినోద్ నాయక్



కొండాపూర్, మేజర్ న్యూస్: గిరిజనులకు అండగా ఛలో కొడంగల్ కార్యక్రమాన్ని ఈనెల 20న లగచర్ల లో నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా గిరిజన సాంఘిక సంక్షేమం నాయకులు వినోద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండాపూర్ మండలంలోని అన్ని తండావాసులు య-ువకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొంటామన్నారు. లంబాడి రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధి కోసం మా రైతులను బలి చేస్తే ఊరుకునేది లేదని రాజ్యాంగబద్ధంగా మా హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం కొండాపూర్ మండల అధ్యక్షులు ధార్మియ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు జయేందర్, నాయకులు అర్జున్ నాయక్, నమ్యా నాయక్ శంకర్, విజయ్, వరుణ్, సంతోష్ లు పాల్గొన్నారు.



ప్రైవేట్ వ్యాపారుల వద్దకు వెళ్లకుండా సన్నరకం వడ్లను మొత్తం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే సేకరించాలని సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహన్ జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరితో కలిసి గజ్వేల్ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం మరియు కొండపాక మండలం దుద్దెల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి తమ శాతం స్వయంగా పరిశీలించి రైతులతో నేరుగా మరియు ఫోన్లో మాట్లాడి కొనుగోలు కేంద్రాల్లో వసతులను మరియు ఇబ్బందులను తెలుసుకున్నారు. పేమెంట్ వరి ధాన్యం సేకరించిన 2 రోజుల్లోనే పడుతుందని తెలుసుకొని అధికారులను అభినందించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు దొడ్డు రకం మరియు సన్న రకం వడ్లు ఎంత శాతం వస్తున్నాయో కనుకున్నారు. అనంతరం కలెక్టరేట్లో సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి జిల్లాలో వరిధాన్యం కొనుగోలు పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ వానాకాలం పంటలో 4 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నదని ఇప్పటికే 90 వేల మెట్రిక్ టన్నుల వరిధాన్యం జిల్లాలోని 419 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చాయని అన్నారు. ఇప్పటి నుండి నెల రోజులు ధాన్యం అధికంగా కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు రైతులకు అందుబాటులో ఉంచి ధాన్యం వేగంగా కొనుగోలు చేసి ట్యాబ్ ఎంట్రీ చేసి మిల్లులకు పంపించాలని తద్వారా రైతులకు త్వరగా పేమెంట్ అవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం ధాన్యాన్ని పండించడానికి రైతులను ప్రోత్సహించిందని దాంతో రాష్ట్రవ్యాప్తంగా సన్న రకం వడ్లు అధికంగా పండాయని అన్నారు. జిల్లాలో 66 కేంద్రాల ద్వారా సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నందున ప్రైవేటు వ్యాపారుల వద్దకు పోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకొని 500 రూపాయల బోనస్ ను అదనంగా రైతులు పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అగ్రిమెంట్ ఇచ్చిన మిల్లర్లతోపాటు డిపార్టర్ల నుండి రికవరీ త్వరగా పూర్తయ్యేలా చూడాలని అన్నారు. రైతులకు వాతావరణం పై ఎప్పటికప్పుడు సమాచారం అందించి వర్షా అవకాశాలు ఉంటే ధాన్యం తడవకుండా జాగ్రత్త పడేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, డిఆర్డిఓ జయదేవ్, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపెద్దమ్మ పెద్దిరాజుల విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం

### మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు ఆహ్వానం



కుకునూర్ పల్లి,మేజర్ న్యూస్: మండల పరిధిలోని ముద్దపూర్ గ్రామంలో ఈనెల 24 నుండి 28 వరకు శ్రీపెద్దమ్మ పెద్దిరాజు ధ్వజ స్తంభం విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం కార్యక్రమానికి మాజీమంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు ఆహ్వానం పత్రికను మాజీ ఎఫ్డిసి వంటేరు ప్రతాప్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు ముద్దాపూర్ ముదిరాజ్ సంఘం సభ్యులు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవీ రవీందర్,కొండపాక పాక్స్ వైస్ చైర్మన్ అమరేందర్, మాజీ సర్పంచ్ బచ్చలి మహిపాల్, కొండపాక బారాస పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్,ముద్దాపూర్ బారాస పార్టీ అధ్యక్షులు రిప్పల స్వామి మరియు ముదిరాజ్ కులస్తులు, భిక్షపతి, మంద మహేష్,వార్డ్ నెంబరు గొడుగు కిషన్,భాస్కర్,బాలకృష్ణ మరియు అదిరములు,గుండు నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యల కాల్చడంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో మంగళవారం వరి కొయ్యలను పొలములోనే కాల్చడం వల్ల జరిగే నష్టాల గూర్చి రైతులకు వివరించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి సోమలింగా రెడ్డి అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చడం వలన సేంద్రియ కర్బన శాతం భూమి లో తగ్గిపోతుందని అలాగే పంట కు సహకరించే బాక్టీరియా , సూక్ష్మ జీవులు చనిపోవడం వల్ల తెగుళ్లు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందన్నారు. నేలలు నిస్సారంగా మారి పంటదిగుబడులు తగ్గుతాయని తెలిపారు. అనంతరం గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి సన్న వరి ధాన్యం కు సంబంధించి గింజ పొడవు వెడల్పు ఎంత క్వాలీ పర్స్ ద్వారా రైతులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ విస్తీర్ణ అధికారులుశ్రీలత, రాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కలిసిన ఎస్సీ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : భెల్ నూతన ఎస్సీ అసోసియేషన్. అధ్యక్షుడు సురేందర్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ వల్లూరి క్రాంతి కలిసిన అసోసియేషన్ సభ్యులు ..ఈ సందర్బంగ అసోసియేషన్ సేవాకార్యక్రమాలను వివరించారు.నూతనంగ ఎన్నికైన సందర్బంగ కలేక్టర్ ను కలిసివట్లు అధ్యక్షుడు సురేందర్ తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కొడాలి సూరేష్ , సభ్యులు శ్రీను , కోటేశ్వర్ రావు, యెలేందర్ , జానయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ 107వ జయంతి

## వేడుకలను ఘనంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



దుబ్బాక ( అర్ సి) అక్బర్ పేట- భూంపల్లి మేజర్ న్యూస్: అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతదేశ తొలి మహిళ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ 107వ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించిన అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం జాతీయ సమైక్యత దినోత్సవం గా జరుపుకుంటుందని తెలిపారు. దేశంలోని పేద ప్రజల కోసం కానా మకాన్ (భోజనము ఇల్లు) ప్రతి పేదవారికి వ్యవసాయ భూములను పంచిన ఘనత ఇందిరాగాంధీ కి దక్కిందన్నారు. బ్యాంకులను జాతీయం చేయడం వలన ప్రజలకు మరింత చేరువ చేశారన్నారు. నెహ్రూ నుంచి అందిపుచ్చుకున్న నాయకత్వ పటిమతో ఉక్కు మహిళగా ఇందిరా గాంధీ దేశ ప్రజలకు మేలు చేసిన ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టారని. ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్ బాల్తే వెంకటేశం ఉత్తమ్ నరేష్ కడవెరుగు జగన్ షేర్ పల్లి స్వామి మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కమటం మల్లేశం సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ గాజుల రమేష్ అక్బర్ పేట గ్రామ అధ్యక్షుడు కూతురి చందు భూంపల్లి గ్రామ అధ్యక్షుడు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి చిట్టాపూర్ గ్రామ అధ్యక్షుడు రెడ్డి బాల్ నరసింహులు చిన్న నిజాంపేట గ్రామ అధ్యక్షుడు షేర్వాపురం బాలరాజు అల్మాస్పూర్ గ్రామ అధ్యక్షుడు గోరిమిండ్ల నర్సింలు జీడిపల్లి రమేష్ రాజు ఏమ్మా ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ గా ఉండి బిఆర్ఎస్ పార్టీ నాయకుడిగాపనిచేస్తున్నారా లేదా

**ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్యవెల్లడించాలని కొడంగల్ నియోజకవర్గం లగచర్ల ఘటనను కేవలం లంబాడీలకు ఆపాదించడం తగదు**

**దుబ్బాక ఎమ్మెల్యే, మెదక్ ఎంపీ ఎలక్షన్లో బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా పనిచేశారని గత గవర్నర్ తమిళ సైకి ఫిర్యాదులు కూడ వెళ్లలేదా**

**: దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్**

దుబ్బాక (అర్ సి) మేజర్ న్యూస్: ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఉన్నా బిఆర్ఎస్ పార్టీ నాయకుడిగా పనిచేస్తున్నారా బక్కి వెంకటయ్య వెల్లడించాలని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ అన్నారు. అక్బర్ పేట మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాతూ బి ఆర్ ఏస్ నాయకుడిగా వ్యవహరించాలని అనుకుంటే ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ గా రాజీనామా చేసి బి ఆర్ ఏస్ పార్టీ లో కొనసాగాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో మాజీ మంత్రి కేటీఆర్ నియోజకవర్గంలో నేరెళ్ల ఘటనలో ఎస్సీలపై ఇసుక లారీలతో దాడి చేయించిన వారి పైన థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఘటన మీకు గుర్తు రావటం లేదా అని ఆయన మండి పడ్డారు. గతంలో బి ఆర్ ఏస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మిమ్మల్ని పట్టించుకున్న దాకాల లేదు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం మీకు ప్రోటోకాల్ పాటిస్తూ మీకు గౌరవం కలిపిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్ మండలం దుద్దెర లగచర్ల గ్రామంలో జరిగిన ఘటనను కేవలం లంబడి వారి సమస్యగా చూపి ఎస్టీ ల పై కపట ప్రేమ చూపడం దారుణమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ లంబాడిలకు అన్యాయం చేస్తుందనడం మీకు బావ్యం కాదని ఆయనఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పోడు భూముల గురించి లంబాడి రైతులు అడుగుతే వారి పైన పోలీసుల తోటి దాడి చేసి కేసులు పెట్టింది నిజం కాదా. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వారికి పోడు భూముల సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అత్యున్నత స్థానం మీకు కలిపిస్తే మీరు మాత్రం బిఆర్ఎస్ పార్టీ నాయకుడిగా వ్యవహరించడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. లగచర్ల సమస్యను



రాజకీయం చేయడం సరికాదని ఆయన అన్నారు. గత దుబ్బాక ఎమ్మెల్యే, మెదక్ ఎంపీ ఎలక్షన్లో మీరు బిఆర్ఎస్ పార్టీకి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్గా ఉ ండి మద్దతు పలికింది నిజం మీ పైన అప్పటి గవర్నర్ తమిళసై కి ఫిర్యాదులు వెళ్లాయని తెలిపారు. ఇప్పటికీ మీరు దుబ్బాక నియోజకవర్గం లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొనే ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శిస్తే మీరు పక్కనే ఉంటూ వత్తస్సు పలకడం సమంజసమేనా అని ప్రశ్నించారు. మీరు రాజకీయం చేయాలనుకుంటే ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీ నాయకునిగా వివరిస్తే మాకు అభ్యంతరం లేదని ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కమటంమల్లేశం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి ఉత్తమ్ నరేష్ కడవెరుగు జగన్ శేర్వపురం బాలరాజ్ గోరిమిండ్ల నర్సింలు జీడిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై గ్రామ సభ



మద్దూర్/మేజర్ న్యూస్: మండలంలోని రేబర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై గ్రామ ప్రత్యేకాధికారి ఎంపీడీవో రామ్మోహన్ గ్రామసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామ్మోహన్ మాట్లాడుతూ 2025 26 ఆర్థిక సంవత్సరానికి గ్రామసభ సమావేశం నిర్వహించి పలు రకాల పనులు మంజూరు కొరకు తీర్మానాలు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం ప్రపంచం మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా మరుగుదొడ్ల వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. గ్రామంలో మంజూరైన మరుగుదొడ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాఫీ అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వీర రాజు, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటమ్మ, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్య, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలు కాల్చడం ద్వారా పర్యావరణానికి తీవ్రముప్పు



మద్దూర్/మేజర్ న్యూస్: వరి కొయ్యలు కాల్చడం ద్వారా పర్యావరణానికి తీవ్రమైన ముప్పు వాటిల్లుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో రామకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మరి కొయ్యలు కాల్చడం పట్ల జరిగే నష్టం పై రైతులకు అవగాహన కల్పించారు. సందర్భంగా ఏవో రామకృష్ణ మాట్లాడుతూ రైతులు వరి కోతలు ముగియగానే తమ పంట పొలాల్లో ఉన్న వరి కొయ్యలను కాల్చివేయడం ద్వారా భూమిలో ఉండే కోటానుకోట్ల సూక్ష్మ జీవులు నశించిపోతాయన్నారు. కొయ్యలను కాల్చడం ద్వారా కోసారం తగ్గుతుంది అన్నారు. వరి కొయ్యలను మట్టిలో కలిపితే అది సహజ సేంద్రియ పద్ధతులుగా మారి భూసారాన్ని పెంచుతాయని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అఖిల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కంఠమయ్య స్ఫూర్తితో కల్లు గీత వృత్తిని కాపాడుకుందాం



మద్దూర్/మేజర్ న్యూస్ : నాడు నరరూప రాక్షసుల నుండి తాటివనాన్ని కాపాడి కల్లు గీత కార్మికుల వృత్తికి రక్షణ కల్పించిన కంఠమయ్య స్ఫూర్తితో నేడు తాటి ఈత వనాన్ని కాపాడుకోవాలని వృత్తిలో ఉపాధిలో మెరుగుపరిచేందుకు ఉ ద్యమించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్ గౌడ్ అన్నారు. మద్దూరు మండలంలోని వంగపల్లి గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన గద్దె నిర్మాణం జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరగడం భూములకు ధరలు పెరగడంతో పట్టేదారులు తాటి ఈత చెట్లను విపరీతంగా తొలగిస్తున్నారు అన్నారు. దీని ద్వారా కళ్ళు గీత కార్మికుల ఉపాధి దెబ్బతింటుంది అన్నారు. చెట్ల పెంపకానికి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని 560 జీవ ఉన్నప్పటికీ ఆచరణలో అమలు కావడం లేదన్నారు. తాటి చెట్ల పైనుండి పడి చావు బతుకుల్లో జీవితాలను వెల్లదిస్తున్న గీత కార్మికుల కు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్ గ్రేషియా బాధితులకు అందించాలని డిమాండ్ చేశారు. లేనిచో గీత కార్మికులను ఏకం చేసి జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం సొసైటీ నాయకులు కూరెళ్ళ రవీందర్ కోరేళ్ళ శంకరయ్య కూరేళ్ల కిష్టయ్య కూరెళ్ళ శ్రీనివాస్ బొంగోని విజయ్ గొరిల్లా తిరుపతి శంకరయ్య వెంకటయ్య నలగోపుల రాజు శ్రీనివాస్ యాదగిరి భవాని సాగర్ అంజయ్య కనకయ్య రామస్వామి సత్తయ్య పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

# భిక్షాటన చేసే వ్యక్తి మృతి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం ఔటర్ సర్వీస్ రోడ్డు అండర్ బ్రిడ్జి కింద భిక్షాటన చేసే వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. నిర్జీవంగా పడి ఉన్న యాచకుడిని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతుడికి 61 వయసు ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మతిస్థిమితం సరిగా లేదని బొల్లారంలో, అండర్ బ్రిడ్జి కింద తిరుగుతూ నిత్యం భిక్షాటన చేసే వాడని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్చెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఎండీఆర్ ఫౌండేషన్ సహకారంతో మృతదేహానికి అంత్యక్రియలు పూర్తి చేశారు.

# కళాయాత్ర వాహనాలను ప్రారంభించిన రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్

**- ప్రజాపాలన లో చేపట్టిన కార్యక్రమాలపై అవగాహన - గ్రామ గ్రామాన ప్రచారం - ప్రజలందరినీ చైతన్య పరచాలి -అణచి వేత,నియంతృత్వం లేని పాలన - ప్రశ్నించే స్వేచ్ఛా ఉంది - 40 శాతం మెస్ చార్జీల పెంపు - ఆరోగ్య శ్రీ అమలు - 200 యూనిట్ల ఉచిత విద్యుత్ - 500 కు గ్యాస్ కనెక్షన్ - 110 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్ ప్రయాణం**

**- 3720 కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణం**



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని హుస్నాబాద్ లో మంగళ వారం రోజున ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు 2024 కి సంబంధించి సమాచార పౌర గో సంబంధాల శాఖ తెలంగాణ సాంస్కృతిక సారథి కళయాత్ర వాహనాలను రాష్ట్ర రవాణా , బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 19 నుండి డిసెంబర్ 7 వరకు గ్రామగ్రామాన గత సంవత్సర కాలంగా తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో చేపట్టిన కార్యక్రమాల పై సాంస్కృతిక కళా బృందం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.సంవత్సర కాలంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను గ్రామగ్రామాన ప్రచారం చేయడానికి సమాచార తెలంగాణ ప్రభుత్వం పక్షాన 33 జిల్లాలలో ఇలాంటి వాహనాల ద్వారా ప్రజలలో అవగాహన కల్పిస్తుందన్నారు. హుస్నాబాద్ ప్రాంత కళాకారులు చారిత్రాత్మక చరిత్ర లో ఉన్నారనీ అన్నారు .ప్రజలందరికీ చైతన్యం కలిగేలా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 110 కోట్ల మంది ప్రయాణం 3720 కోట్ల రూపాయలు విలువైన ఉచిత ప్రయాణం చేశారనీ పేర్కొన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ ,ఆరోగ్య శ్రీ అమలు చేస్తున్నామని అన్నారు.పది సంవత్సరాల తరువాత 40 శాతం మెస్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ,యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ లను ప్రారంభిస్తుందన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం చేసే కార్యక్రమాలు అవగాహన కల్పించాలనీ సూచించారు. అణిచివేత , నియంతృత్వం లేని పాలనను కొనసాగిస్తున్నామని అన్నారు. స్వేచ్ఛా ఉందనీ అన్నారు.ఎమ్మెల్యేలు మంత్రులను ఎవరినైనా కలవవచ్చనీ చెప్పారు.

నిరసనలు తెలిపే హక్కు ఉందన్నారు.ఎవరినైనా కలిసే స్వేచ్ఛను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇందిరమ్మ జయంతి సందర్భంగా ప్రారంభిస్తున్న ఈ కార్యక్రమం గ్రామాల్లో అందరికి విస్తృతంగా ఆవాహన కల్పించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి,జిల్లా అదనపు కలెక్టరు అబ్దుల్ హమీద్,హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకన్న, డీపీఆర్ఓ రవికుమార్,ఆర్ డి ఓ రామ్మూర్తి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కళాయాత్ర వాహనాలను రాష్ట్ర రవాణా , బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 19 నుండి డిసెంబర్ 7 వరకు గ్రామగ్రామాన గత సంవత్సర కాలంగా తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో చేపట్టిన కార్యక్రమాల పై సాంస్కృతిక కళా బృందం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.సంవత్సర కాలంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను గ్రామగ్రామాన ప్రచారం చేయడానికి సమాచార తెలంగాణ ప్రభుత్వం పక్షాన 33 జిల్లాలలో ఇలాంటి వాహనాల ద్వారా ప్రజలలో అవగాహన కల్పిస్తుందన్నారు. హుస్నాబాద్ ప్రాంత కళాకారులు చారిత్రాత్మక చరిత్ర లో ఉన్నారనీ అన్నారు. ప్రజలందరికీ చైతన్యం కలిగేలా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 110 కోట్ల మంది ప్రయాణం 3720 కోట్ల రూపాయలు విలువైన ఉచిత ప్రయాణం చేశారనీ పేర్కొన్నారు.200 యూనిట్ల




ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ ,ఆరోగ్య శ్రీ అమలు చేస్తున్నామని అన్నారు.పది సంవత్సరాల తరువాత 40 శాతం మెస్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ,యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ లను ప్రారంభిస్తుందన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం చేసే కార్యక్రమాలు అవగాహన కల్పించాలనీ సూచించారు. అణిచివేత , నియంతృత్వం లేని పాలనను కొనసాగిస్తున్నామని అన్నారు. ఎలాంటి నిర్బంధాలు ఆంక్షలు లేని స్వేచ్ఛ గల పాలన చేస్తున్నామని అన్నారు.ఎమ్మెల్యేలు మంత్రులను ఎవరినైనా కలవవచ్చనీ చెప్పారు. నిరసనలు తెలిపే హక్కు ఉందన్నారు.ఎవరినైనా కలిసే స్వేచ్ఛను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇందిరమ్మ జయంతి సందర్భంగా ప్రారంభిస్తున్న ఈ కార్యక్రమం గ్రామాల్లో అందరికి విస్తృతంగా ఆవాహన కల్పించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి,జిల్లా అదనపు కలెక్టరు అబ్దుల్ హమీద్,హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకన్న, డీపీఆర్ఓ రవికుమార్,ఆర్ డి ఓ రామ్మూర్తి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలను, పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్

**- వైద్య కళాశాలలో పారా మెడికల్ డిప్లొమా ఇన్ ల్యాబ్ టెక్నీషియన్, డిప్లమా ఇన్ అనస్తీసియా టెక్నీషియన్ కోర్సులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను కౌన్సిలింగ్ ద్వారా రిక్రూట్మెంట్ - నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు భవనాన్ని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటాం - వైద్య కళాశాలలో ల్యాబ్, హాస్టల్స్ లోఎలక్ట్రికల్, వర్క్స్, విండోస్, ఏర్పాటు పనులు పూర్తి చేయాలి**

**: మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...వైద్య కళాశాలలో పారా మెడికల్ డిప్లొమా ఇన్ ల్యాబ్ టెక్నీషియన్, డిప్లమా ఇన్ అనస్తీసియా టెక్నీషియన్ కోర్సులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను కౌన్సిలింగ్ ద్వారా రిక్రూట్మెంట్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మెదక్ పట్టణంలో విస్తృతంగా పర్యటించి వైద్య కళాశాల, పారా మెడికల్ సిబ్బంది నియామకం,మరియు నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు భవనము సమకూర్చు టపై సంబంధిత వైద్య కళాశాలను, నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు సంబంధించిన భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ముందుగా వైద్య కళాశాలలో ల్యాబ్స్ ను పరిశీలించి ఎలక్ట్రికల్ వర్క్ త్వరితగతిన పూర్తి చేయాలని, హాస్టల్స్ లో మరుగుదొడ్లు ఇంకా మిగిలి ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ తాగునీరు వైద్య కళాశాలకు వచ్చేలా చూడాలని సూపర్డెంట్ అభ్యర్థన మేరకు మిషన్ భగీరథ అధికారులతో సంప్రదించి సమస్త పరిష్కరించే విధంగా చూస్తామని చెప్పారు. నర్సింగ్ కాలేజ్ ఏర్పాటుకు భవనాన్ని సమకూర్చుటలో భాగంగా బిల్డింగ్ ఓనర్ తో సంప్రదించి చర్యలు చేపడతామన్నారు. నర్సింగ్ స్టూడెంట్స్ జాయిన్ అవుతున్నారని డిసెంబర్ నాటికి క్లాసులు ప్రారంభించాల్సి ఉందని అన్నారు.వైద్య కళాశాలలో పారా మెడికల్ సిబ్బంది గతంలో ఇచ్చిన ప్రకటన ఆధారంగా ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్నారని ఈనెల 25 లోపు



కౌన్సిలింగ్ నిర్వహించి రిక్రూట్మెంట్ చేయాలని సంబంధిత సూపరిండెంట్ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ కమలాదేవి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టయ్య పల్లిలో పర్యటించిన ట్రైని కలెక్టర్ ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలోని కిష్టయ్య పల్లి గ్రామంలో ట్రైన్ కలెక్టర్ మనోజ్ కుమార్ పర్యటించారు.మంగళవారం గ్రామంలోని సర్వే నెంబర్ 166 లోని ప్రభుత్వ, పట్టా భూములను పరిశీలించారు.ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం పై వచ్చిన ఫిర్యాదుల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో తాసిల్దార్ బిక్షపతి, గడ్డపోతారం మాజీ సర్పంచ్ ప్రకాశం చారి, ఆర్ఐ జయప్రకాష్ నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ 107వ జయంతిని ఘనంగా నిర్వహించిన దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



దుబ్బాక ( అర్ సి) దుబ్బాక మేజర్ న్యూస్: భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా దుబ్బాకలో ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా జయంతి జరిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అనంతులశ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ పేద ప్రజలకు ఎంతో మేలు చేసిందని దేశ ప్రజలకు ఆమె ప్రాణ త్యాగం చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమములో మండల అధ్యక్షులు కొంగరి రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన తాసిల్దార్ గ్రేసీ బాయ్



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్: పెద్ద శంకరంపేట పట్టణ శివారులోని సబ్ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం మండల తాసిల్దార్ గ్రేసీబాయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా రైతులతో వరి ధాన్యం కొనుగోలు పట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.. రైతులు తెచ్చిన ధాన్యాన్ని తేమశాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేయడంతో పాటు లారీలలో రైస్ మిల్లర్లకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు.. ఆమె వెంట తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది.. రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కళాయాత్ర ప్రారంభం

**- జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్ రాహుల్ రాజ్ - డిసెంబర్ -7 దాకా కొనసాగనున్న కళాయాత్ర ఉత్సవాలు**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....ప్రజా పాలన కళాయాత్ర సమాచార, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆద్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్ల తో సిద్ధం చేయగా, కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు.ప్రజా విజయోత్సవాలు ఈ నెల 19-11-2024 నుంచి డిసెంబర్ 07-12-2024 జిల్లాలోని మెదక్, నర్సాపూర్, రామాయంపేట, తూప్రాన్ మున్సిపాలిటీలు, 21 మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై ప్రచారం చేయనున్నారు. మెదక్, నర్సాపూర్, రామాయంపేట, తూప్రాన్ మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో, ప్రతి మండలం నుంచి మూడు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కళాయాత్ర మెదక్ జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, ప్రజల జీవన విధానాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్యక్రమాన్ని ప్రజలలో తీసుకువెళ్లడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు ఆర్టీసీ ఉచిత ప్రయాణం ద్వారా ఒక కోటి 62 లక్షల మంది మహిళలు బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యం పొందగా, 53 కోట్ల 24 లక్షల రూపాయలు లబ్ధి చేకూరిందన్నారు. గృహ జ్యోతి కార్యక్రమం ద్వారా 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ఉచిత కరెంటు మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 01 లక్ష 25 వేల 737 మంది వినియోగదారులకు చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా జిల్లాలో 31 కోట్ల 36 లక్షల సబ్సిడీ అందజేసింది.రైతు రుణమాఫీ, ఎంప్లాయిమెంట్ కార్డు, ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు, అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా మరమ్మతులు చేయడం జరిగిందన్నారు. 4359 మహిళా స్వయం సహాయక సంఘాలకు సుమారు 354 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగిందని, స్త్రీ నిధి ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 28 కోట్ల రూపాయల రుణం, మైక్రో ఎంటర్ప్రైజెస్ లను 51 కోట్ల 20 లక్షలు రూపాయల వ్యయంతో పూర్తి చేయబడినవి. రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఐదు లక్షల రూపాయలు ఉన్న , దానిని 10 లక్షల రూపాయలకు పెంచిందన్నారు. జిల్లాలో 13,393 పేదల చికిత్సలు పొందగలిగారని వివరించారు. ఇందుకుగాను 32 కోట్ల తొమ్మిది లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని చెప్పారు.మహిళలకు 500 రూపాయలు వంట గ్యాస్ సబ్సిడీ ద్వారా అందించడం జరిగిందని 01 లక్ష 22 వేల 672 మంది వినియోగదారులకు గాను ,02 లక్షల 53,000 గ్యాస్ సిలిండర్లు అందించి 07 కోట్ల 18 లక్షల సబ్సిడీ అందించడం జరిగిందన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు ఘనంగా



నిర్వహించడానికి పాలనయంత్రాంగం నిరంతర కృషి చేస్తుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకుచర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాల సమగ్ర కుటుంబ సర్వే 1, లక్ష 50 వేల కుటుంబాలు సర్వే పూర్తయిందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కే రామచంద్ర రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీసీ డిఎం సంబంధిత తెలంగాణ సాంస్కృతిక కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు తమ వైకల్య స్థితికి కృంగిపోవద్దు : కలెక్టర్ క్రాంతి వల్లూరు

**- ఆత్మవిశ్వాసం పట్టుదల ఉంటే దివ్యాంగులు అద్భుత విజయాలు సాధించవచ్చు**

**- జాతీయ దివ్యాంగుల క్రీడలు పోటీలను ప్రారంభించిన : జిల్లా కలెక్టర్**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : దివ్యాంగులు తమ ఇంగవైకల్యం ను చూసి కుంగిపోవద్దని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ఆత్మవిశ్వాసం పట్టుదల ఉంటే అద్భుత విజయాలు సాధించవచ్చు అన్నారు.మంగళవారంసంగారెడ్డి పట్టణం లోని అంబేద్కర్ స్టేడియం లో జాతీయ దివ్యాంగుల క్రీడలను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వైకల్యం శరీరానికి మాత్రమే అన్నారు. మనసుకు కాదు. అని ఆత్మవిశ్వాసం, పట్టుదల ఉంటే దివ్యాంగులూ అద్భుత విజయాలను సాధించగలరని తెలిపారు. దివ్యాంగుల క్రీడల ప్రాముఖ్యత, స్ఫూర్తిదాయకమైన విజయాలగురుంచి కలెక్టర్ వారికి



వివరించారు. జీవితంలో విద్య యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. జీవితంలో చదువు అత్యంత కీలకమైనది. చదువుతోనే మనం మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చు నని పేర్కొన్నారు.ఐఏఎస్ శిక్షణ సమయంలో తన బ్యాచ్మేట్ అజయ్ అరోరా గురించి ఆమె ప్రస్తావిస్తూ, ఆయన పూర్తిగా అంధుడు,తను పట్టుదలతో ఐఏఎస్ సాధించి, ప్రస్తుతం రాజస్థాన్ క్యాడర్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారు అని ఉదాహరణగా పేర్కొన్నారు.మీరు చదువులో మంచి స్థాయిని సాధించి జీవితంలో ముందుకు వెళ్లాలన్నారు. మీ ప్రయత్నం మీ కుటుంబానికి, సమాజానికి గర్వకారణం కావాలన్నారు. దివ్యాంగులు ఉన్నత శిఖరాలు అందుకోవాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సోలార్ సొసైటీ ప్రెసిడెంట్ జుబేదా చూపిన ప్రేరణను ప్రశంసించారు. సోలార్ సొసైటీని స్థాపించి, తానే ఆదాయం పొందడమే కాకుండా, ఇతరులకు ఉపాధి కల్పించడం ద్వారా అందరికి ఆదర్శంగా నిలిచారని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, యువజన సంక్షేమ శాఖ అధికారి కాసిం బేగ్, దివ్యాంగుల అసోసియేషన్ సభ్యులు సాయికుమార్, రవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆర్టీసీ అవుట్ సోర్సింగ్

**కాంట్రాక్ట్ అసోసియేషన్ సమావేశం**



రామచంద్రపురం మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా కేంద్రం తెలంగాణ ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు అసోసియేషన్ కాంట్రాక్టర్ ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఉమ్మడి మెదక్ జిల్లా లో జరుగుతున్నటువంటి తెలంగాణ ఆర్టీసీ సమస్యలపై అధికారులతో చర్చించి సమస్యను తీర్చేవిందంగా ముందుకు సాగుతామని ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు అసోసియేషన్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు అసోసియేషన్ అధ్యక్షుడు ఇస్మాయిల్, జనరల్ సెక్రటరీ రాగం సూర్య ప్రకాష్, ట్రెజరర్ సుభాష్, బైకన్ నవీన్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్, మెదక్ జిల్లా అధ్యక్షుడు షఫీ ఉద్దీన్, జనరల్ సెక్రటరీ గుణవర్ధన్ గౌడ్, స్వామి, అలీం, అశోక్, తదితరులు పాల్గొన్నారు.ద

# పట్టణంలోని వివిధ షాపులలో

**తనిఖీలు నిర్వహించడం డిటిసిఎస్**




పటాన్ చేరు మేజర్ న్యూస్ : పటాన్ చేరు పట్టణంలోని వివిధ షాపులలో తనిఖీలు నిర్వహించడం డి టి సి ఎస్ అనుపం తనిఖీలు చేశారు తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి రేషన్ డీలర్లు, సమయం ప్రకారం రేషన్ షాపులు ఓపెన్ చేయాలి అని అన్నారు. షాపులో ఉన్న స్టాక్ బ్యాలెన్స్ ను ఎప్పటికప్పుడు బోర్డుపై రాసి ప్రదర్శించాలని, కార్డు హోల్డర్లు లతో ఎటువంటి వివాదాలకు తావు లేకుండా పనిచేయాలని సూచించారు.ఎప్పటికప్పుడు రేషన్ షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, అవకతవకులు జరుగుతున్నట్లు తమ దృష్టికి వస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అందే బీరయ్య ను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి అందే బీరయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో బైక్ అదుపుతప్పి ఎడమ భుజానికి గాయం కావడంతో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంది చేర్యాల పట్టణంలోని ఆయన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. మంగళవారం చేర్యాలలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని తదుపరి చికిత్స కోసం నీలిమ హాస్పిటల్ కి రావాలని, త్వరగా కోలుకోవాలని కోరారు.

# ప్రజల సంకల్పం కోసమే ప్రజా సంకల్ప దీక్ష

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్



చేర్యాల : ప్రజల సంకల్పం కోసమే జేఏసీ ఆధ్వర్యంలో ప్రజా సంకల్ప దీక్ష చేస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ తెలిపారు. మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీపీఐ నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఆకాంక్షను నెరవేర్చే ఉద్యమంలో భాగంగా చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలనే దృఢ సంకల్పంతో గత 10 సంవత్సరాలుగా అనేక పోరాటాలు నిర్వహించామని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న కాలంలో చేర్యాల ప్రాంతాన్ని అశాస్త్రీయబద్ధంగా విభజించి ప్రజలు వివిధ రకాల పనుల కోసం వెళ్లాలంటే హుస్నాబాద్, సిద్దిపేట, గజ్వేల్, భువనగిరి, జనగామ, సంగారెడ్డి ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని, బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో చేర్యాల ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. ఒకప్పుడు తాలూకగా, నియోజకవర్గ కేంద్రంగా, పెద్ద మండలంగా ఉండి నేడు పూర్తిగా అస్తిత్వాన్ని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజల భౌగోళిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చేర్యాల ప్రజల ఆకాంక్ష రెవెన్యూ డివిజన్ సాధనే ఏకైక లక్ష్యంగా చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 30న చేర్యాల పట్టణంలోని అంగడి బజార్ వద్ద ప్రజాసంకల్ప దీక్ష చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రజా సంకల్ప దీక్షకు సీపీఐ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, విద్యార్థి, యువజన, ఉద్యోగ మేధావులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు జంగిలి యాదగిరి, వలబోజు నర్సింహా చారి, కత్తుల భాస్కర్ రెడ్డి, ఎగుర్ల ఎల్లయ్య, కత్తుల నర్సింహా రెడ్డి, మల్లిగారి నర్సింహులు, రంగు రాజయ్య, తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న బిజెపి ప్రభుత్వం

మద్దూర్/మేజర్ న్యూస్: కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందని రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల గారడీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మద్దూరు మండల కేంద్రంలో సిపిఎం ఆరవ మహాసభ ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి ఎర్రజెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలోని తాజ్ మహల్ గార్డెన్ లో మండల కమిటీ సభ్యులు ఎండి షఫీ అధ్యక్షతన జరిగిన సిపిఎం మహాసభకు ఆయన హాజరై మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ కార్పోరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్నాడని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటు పరం చేస్తూ పేద ప్రజలపై అనేక భారాలు మోపుతున్నదన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులపై మైనారిటీలపై దాడులు చేస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూసి ప్రక్షాళన పేరుతో 150 లక్షల కోట్లను కేటాయించడం దోచుకునేందుకేనని అన్నారు. ప్రభుత్వ పాలనను పక్కనపెట్టి హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ నిరంతర



పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్ శెట్టిపల్లి సత్తిరెడ్డి జిల్లా కొంగర వెంకట్ మావో ఆలేటి యాదగిరి చొప్పరి రవి కుమార్ దాసరి ప్రశాంత్ తాడూరి రవీందర్ మండల్ నాయకులు ప్రశాంత్ నారదాసు కనకయ్య బేజాడి మల్లారెడ్డి వేల్పుల విజయ్ కుమార్ కొండూరు ఎల్ల స్వామి రమేష్ నరేష్ ఎల్లయ్య వాసుదేవ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంట సాగు పై అవగాహన సదస్సు నిర్వహించిన : వ్యవసాయ ఉద్యాన శాఖల అధికారులు ప్రవీణ్. డి రమేష్



దుబ్బాక ( అర్ సి) అక్బర్ పేట– భూంపల్లి దుబ్బాక మేజర్ న్యూస్: మండలల పరిధిలోని చిట్టపూర్ దుబ్బాక మండలపరిధిలోని హబ్సిపూర్ గ్రామంలోని గొల్ల జగదీశ్వర్ ఆయిల్ పామ్ తోట ఆవరణలో ఉద్యానశాఖ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ పంట సాగుపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి డి. రమేష్ వ్యవసాయ అధికారులు ప్రవీణ్ వి సత్యాన్వేష్గారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ యొక్క సాగు విశిష్టత ప్రాముఖ్యత యాజమాన్య పద్ధతులు ఉద్యాన శాఖ ద్వారా అందించే రాయితీ వివరాలను రైతులకు క్లుప్తంగా వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు చేపట్టడం వల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందన్నారు. మిగతా అన్ని రకాల పంటలతో పోలిస్తే పామాయిల్ పంట రైతులకు అనేక ప్రయోజనాలను చేకూర్చుతుంది అన్నారు. ఆయిల్ పంట పైన ఆసక్తి ఉన్న రైతులు తమకు దగ్గరలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులకు మండల వ్యవసాయ అధికారికి ఆయిల్ పంప్ కంపెనీ ప్రతినిధులకు ఉద్యాన శాఖ అధికారులకు వారి దరఖాస్తులను అందించవలసిందిగా కోరడం జరిగిందన్నారు. ఉద్యాన శాఖ అధికారి డి రమేష్ మాట్లాడుతూ మొదటి మూడు సంవత్సరాల వరకు అంతర పంటల ద్వారా రైతులకు ఆదాయం చేకూరుస్తుందని అన్నారు. పామాయిల్ పంటలో ఎటువంటి చీడపీడల బెడద ఉండకపోవడం వలన రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందన్నారు ఖచ్చితమైన మార్కెట్ సదుపాయం ఉండడం వలన పక్కా నీటి వ్యవస్థ కలిగిన రైతులు ఆయిల్ ఫామ్ సాగు వైపు ఆసక్తి కనబరచాలన్నారు. ఉద్యాన శాఖ ద్వారా మొక్కలకు



డ్రిప్పు పరికరాలకు నాలుగు సంవత్సరాల యాజమాన్యానికి రాయితీ లభిస్తుందన్నారు.జైన్ ఇరిగేషన్ డ్రిప్ప కంపెనీ వారు ఆయిల్ పామ్ తోటలో ఎరువుల యాజమాన్యాన్ని బిందు సేద్యం ద్వారా ఎలా వాడాలో చూపించడం జరిగింది.ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# అధికారుల్లో చలనం మంజీరా పైప్లైన్ కు మరమ్మతులు

## సూర్య నేటి దినపత్రిక వార్తకు స్పందన



జిన్నారం మేజర్ న్యూస్:గత రెండు రోజుల క్రితం బొల్లారం పారిశ్రామిక వాడలోని హనుమాన్ ఆలయం నుంచి జెనెక్స్ పరిశ్రమకు వెళ్లే రోడ్డు మార్గంలో మంజీరా పైప్ లైన్ లీకేజీ పేరిట సూర్య నేటి దినపత్రికలో ప్రచురించిన వార్తకు మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు. కమిషనర్ మంగతాయారు,ఆర్వో నర్సింలు ఆదేశాల మేరకు మంగళవారం మున్సిపల్ వాటర్ సప్లై సిబ్బంది పైప్లైన్ లీకేజీ సమస్యను మరమ్మతులు నిర్వహించి బాగు చేశారు. సమస్యను పరిష్కరించిన మున్సిపల్ అధికారులకు పారిశ్రామిక వాడ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీను, సంప్ ఆపరేటర్ శ్రీహరి, సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ సేవలు సదాస్మరణీయం

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి
- బాలాజీ నగర్ లో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



జిన్నారం మేజర్ న్యూస్:స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతి సందర్భంగా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ నగర్ లో మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలనీలోని ఇందిరా గాంధీ విగ్రహానికి నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ఇందిరాగాంధీ విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ, ఆమె చూపించిన నాయకత్వం, దేశానికి అందించిన సేవల గురించి హర్షం వ్యక్తం చేశారు. స్వతంత్ర భారతదేశం చరిత్రలో ఆమె పాత్రను కొనియాడుతూ, ఆమె ఆదర్శాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, జిఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## చేర్యాల డివిజన్ ఏర్పాటు పై బిఆర్ఎస్ నాయకులతో దిశా నిర్దేశం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల మండలకేంద్రంలోని ఈడెన్ గార్డెన్ లో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం స్థానిక బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల సమావేశంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని దిశా నిర్దేశం చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ నాలుగు మండలాల్లో మనందరం చాలా ఐక్యంగా సంవత్సరంలోపు అన్ని కార్యక్రమాలు చేసుకున్నాం.ప్రభుత్వం పోయిందనే భాదను దిగ మింగుకుంటూ పార్టీ కోసం రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో కంటే జనగామ యాక్టువ్ గా ఉంటే. నియోజకవర్గంలో చేర్యాల చాలా యాక్టువ్ గా ఉంటుంది.ఇక్కడ పార్టీ నాయకత్వం బలంగా ఉంటుంది..అనంతరం పలు అంశాలు తెలియచేసారు.

# ఎస్సీ , ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యని విమర్శించే స్థాయి నీది కాదు

## బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జీడిపల్లి రవి

దుబ్బాక (అర్ సి) అక్బర్ పేట– భూంపల్లి మేజర్ న్యూస్: ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మీద చేసిన ఆరోపణలు దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాతూరి వెంకట్ స్వామి నిరుపించాలని అక్బర్ పేట భూంపల్లి బి ఆర్ ఏస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి డిమాండు చేశారు. అక్బర్ పేట భూంపల్లి మండలం కేంద్రంలో మంగళవారం బి ఆర్ ఏస్ పార్టీ మండలం అధ్యక్షుడు జీడిపల్లి రవి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సధర్బంగా ఆయన మాట్లాడుతూ బక్కి వెంకటయ్యను విమర్శించే స్థాయి నీది కాదని ఆయన మండిపడ్డారు. ఎక్కడైనా టిఆర్ఎస్ కండువా కప్పుకొని ఆయన రాజకీయం చేసినట్టు నువ్వు నిరూపించాలని ఆయన ధ్వజమెత్తారు.అధికారపార్టీ కాంగ్రెస్ ఉన్నదని నువ్వు వీర్రావిగుతూ మాట్లాడుతున్నావని ఆయన అన్నారు. వార్డు మెంబర్ గెలువని వ్యక్తి వి నీవు అన్నారు.రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఆయన ఉన్నారు. పదవికి నువ్వు గౌరవం ఇవ్వకుండా మాట్లాడటం సరికాదని ఆయన మండి పడ్డారు. నువ్వు చేసిన ఆరోపణలు నిరధారణమైనవి. నువు చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండు చేశాడు. లేకుంటే మా దళితులం ఏకమై



ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు జీడిపల్లి రవి జీడిపల్లి సురేష్ సిద్ధిరములు శ్రీనివాస్ భాస్కర్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కుప్పలు రోడ్లపై పోయరాదు

### -రోడ్లపై ధాన్యం కుప్పలు పోయడం వల్ల ప్రమాదాలు గురవుతున్నాయి రైతులకు పోలీసుల -సహకారం అందిస్తాం :తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ సర్కిల్ పరిధిలోని దండుపల్లి చౌరస్తాలో రైతులు ధాన్యం కుప్పలు రోడ్లపై డాక్టర్ ద్వారా తీసుకోవచ్చి రోడ్లపై పోయడం వల్ల ప్రమాదాలు గురవుతున్నాయి, ముఖ్య అతిథిగా తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మనోరబాద్ మండలం దండుపల్లి చౌరస్తాలో వరి ధాన్యం కుప్పలు రైతులకు రోడ్లపై తూప్రాన్ సర్కిల్ పరిధిలోని చాలా ప్రమాదాలు వ్యక్తులు గురవుతున్నారు, కాబట్టి తక్షణమే వరి ధాన్యం కుప్పలు తీసివేయాలని రైతులకు అవగాహన కల్పించారు. సీఐ రంగా కృష్ణ మాట్లాడుతూ రైతులు చెప్పిన కూడా పట్టించుకోకపోవడం బాధాకరం ధాన్యం కుప్పలు తొందరగా తీసేసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్ల ద్వారా రైతులు తొందరగా అమ్ముకోవాలని మరియు రైతులకు పోలీసుల నుండి సహకారం కావాలంటే అందుబాటులో ఉంటామని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మనోరహాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్, ప్రాథమిక వ్యవసాయ సొసైటీ సంఘం చైర్మన్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

చేగుంట మేజర్ న్యూస్ : భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ 107 వ జయంతి వేడుకలు మండల కేంద్రమైన చేగుంటలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. చేగుంటలోని గాంధీ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్గీయ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వడ్ల నవీన్ మాట్లాడుతూ భారతదేశానికి తొలి మహిళా ప్రధానమంత్రిగా న భూతో న భవిష్యత్ అనే విధంగా దేశ ప్రజలందరికీ సేవలందించి, ఎనలేని కీర్తిని పొందారని కొనియాడారు. తన తండ్రి జవహర్లాల్ నెహ్రూ నుంచి వారసత్వంగా రాజకీయ నాయకత్వ లక్షణాలను అలవర్చుకుని ప్రజల మన్ననలతో ప్రధానమంత్రిగా సుదీర్ఘకాలం సేవలందించారన్నారు. ఆమె కాలంలోనే దేశంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు. బ్యాంకుల జాతీయ కరణ దేశ ఆర్థిక వ్యవస్థకు ఆయువుపట్టుగా నిలిచిందన్నారు. రాజకీయ ఒడుదుడుకులను తట్టుకొని తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. తను ప్రవేశపెట్టిన పథకాలతో పేద ప్రజల మనుషులలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఎమర్జెన్సీ అపవాదులు తట్టుకొని కూడా



రాజకీయాలలో నిలదొక్కుకొని తన చతురతతో ఉక్కు మహిళగా ప్రపంచంలో నిలిచిపోయారన్నారు. మెదక్ ఎంపీగా గెలుపొంది దేశ ప్రధానిగా అయి జిల్లాకు ఎనలేని సేవలందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొండి శ్రీనివాస్, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయికుమార్ గౌడ్, సందుగు శ్రీకాంత్, స్టాలిన్ నర్సింలు, మహేష్, మొజామిల్, కురుమ లక్ష్మి ,మోహన్ నాయక్ ,నదీమ్, చౌదరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు వాడకంతో అనారోగ్యం తప్పదు :డాక్టర్ నిమ్రాతరుణమ్



కోహెడమేజర్ న్యూస్ :పొగాకు వాడకంతో అనారోగ్యం తప్పదని డాక్టర్ నిమ్రాతరుణమ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పొగాకు వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పొగాకు వాడకం కొద్ది కొద్దిగా మానవ శరీరంలో ప్రవేశించి ఒక్కో అవయవాలను పాడుచేస్తుందన్నారు. అలాగే ముఖ్యమైన అవయవాల్కెన కాలేయం, ఊపిరితిత్తులు, గుండెలాంటి వాటిపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుందన్నారు. అతివాడకంతో క్యాన్సర్లాంటి వ్యాధులు ప్రబలుతాయని హెచ్చరించారు.

విద్యార్థిదశ కీలకమైనదని ఇలాంటి చెడువ్యసనాలకు లోనుకాకుండా తగు జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ మహమూద్, సూపర్వైజర్ సుభద్ర, ఫార్మసిస్ట్ సమ్మయ్య, ఏఎన్ఎం గోవిందు మంజుల, ఆశా కార్యకర్తలు కవిత, పుష్ప, ఉపాధ్యాయులు ఓదేలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మద్దూర్ మండల కేంద్రంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షులు మేక మల్లేశం ఆధ్వర్యంలో భారత మహిళా తోలి ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి హాజరై పార్టీ నాయకులతో కలిసి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ సేవలు మరువలేని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బోయిని శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఊట్ల శ్రీధర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మనోహర్, మద్దూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎఫ్ఎం షౌకత్ హలీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాజ్ మహమ్మద్, మండల నాయకులు ఇట్టబోయిన కనక చంద్రం, కవ్వం భాస్కర్ రెడ్డి, బూరుగు శంకర్ గౌడ్, జీడి కంటి సురేష్, ముంతాజ్, పండుగ వేణుగోపాల్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన హనుమంతు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ అండర్–14 జాతీయ స్థాయి వాలిబాల్ పోటీలకు రాయికోడ్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి కి చెందిన హన్మంత్ ఎంపికయ్యారు. ఇటీవల చేగుంటలో నిర్వహించిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలో.. విద్యార్థి ప్రతిభకు ప్రశంస పత్రం అందజేసినట్లు మండల విద్యాధికారి వి. అంజయ్య తెలిపారు.

## అంతర్జాతీయ పత్రిక దినోత్సవం సందర్బంగా మండల పాత్రికేయులకు ఘనంగా సన్మానం చేసిన రాయికొడ్ యం, ఈ ఓ అంజయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ అంతర్జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా రాయికొడ్ మండల పాత్రికేయులకు మరియు ఎలాక్ట్రానికి మీడియా రిపోటర్లకు రాయికొడ్ మండల యం, ఈ, ఓ అంజయ్య, రాయికొడ్ జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించి మంగళ వారం నాడు శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యం, ఈ, ఓ అంజయ్య మాట్లాడుతూ,సమాజము లో ఎలాంటి అన్యాయాలు ,అక్రమాలు జరిగిన ప్రజల దృష్టికి తీసుకెళ్లేది ఒక్క పత్రిక విలేకర్లు మాత్రమే అన్నారు.అంతే కాకుండా పెన్ను,గన్నులంటిది అన్నారు.అన్యాయాన్ని ప్రశ్నించడములో పత్రిక విలేకర్లు మరియు ఎలాక్ట్రానికి మీడియా రిపోటర్లు ముందంజలో ఉండి అన్యాయాన్ని ఎదిరిస్తూ ఉంటారని అన్నారు. అదే విధంగా ప్రపంచములో నిజాన్ని నిర్భయంగా తమ కలముతో సమాజాన్ని చైతన్యం పరుస్తున్న పాత్రికేయులకు అంతర్జాతీయ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశాడు మరియు మండల విలేకర్లు ఎంఈఓ అంజయ్య గారికి కృతజ్ఞతలు తెలిపారు

## మన మరుగుదొడ్డి-మన ఆత్మగౌరవం



రామాయంపేట మేజర్ న్యూస్ : ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా మరుగుదొడ్లు మన ఆత్మ గౌరవాన్ని కాపాడతాయని రాంపూర్ పంచాయతీ సెక్రెటరీ చంద్రహాస్ తెలిపారు. మరుగుదొడ్లను పరిశుభ్రంగా సుస్థిరంగా ఉపయోగించుకోవాలని సంపూర్ణ స్వచ్ఛతకై మరుగుదొడ్లు క్రియాశీలక పాత్ర వహిస్తాయని రాంపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా రాంపూర్ గ్రామంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహింపచేయడం జరిగింది ఈ ర్యాలీలో ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్, సుకన్య, చంద్రకాంత్, కుమారస్వామి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత డయాబెటిస్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## మధుమేహం పట్ల అవగాహన కల్పించడం అభినందనీయం : జిల్లా ట్రైని కలెక్టర్ మనోజ్



అందోల్ మేజర్ న్యూస్ : యువత డయాబెటిస్ వ్యాధి బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ట్రైని కలెక్టర్ మనోజ్ సూచించారు. లయన్స్ క్లబ్ ప్రోగ్రాం చైర్మన్ ఆకుల రాంబాబు అధ్యక్షతన మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో డయాబెటిస్ అవగాహన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధుమేహం గురించి లయన్స్ క్లబ్ అవగాహన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఆయన కొనియాడారు. మనిషికి మొదటగా వచ్చే వ్యాధులలో డయాబెటిస్ వ్యాధి అని ఆయన అన్నారు. ప్రపంచంలో ఎక్కువ శాతం జనాలు డయాబెటిస్ బారిన పడుతున్నారని ఆయన అన్నారు. సరైన ఆహారం, వ్యాయామం చేయకపోవడం వలన ఈ వ్యాధి తొందరగా వచ్చే అవకాశం ఉందన్నారు. 35 నుంచి 40 ఏళ్ల యువతకు గుండె జబ్బులు, ఇతర వ్యాధులు వస్తున్నాయని ఆయన అన్నారు. ఈ వ్యాధి రాకుండా ఉండాలంటే తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యతను లయన్స్ క్లబ్ తీసుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అశోక్, లయన్స్ క్లబ్ జిల్లా డయాబెటిస్ కార్యదర్శి డాక్టర్ కె. అనంతరెడ్డి, జిల్లా కార్యదర్శి ఎస్. జగన్ మోహన్ రెడ్డి, జోన్ చైర్మన్ రామకృష్ణ, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అల్లే శ్రీకాంత్, జి. ఆర్. మధుసూదన్ రెడ్డి, కోశాధికారి జి. సంతోష్, సభ్యులు ఆర్. ప్రదీప్ గౌడ్, పి. సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం



అందోల్ మేజర్ న్యూస్ : ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగిద్దామని కాంగ్రెస్ పార్టీ అందోల్ జోగిపేట మున్సిపాలిటీ కౌన్సిలర్ చిట్టిబాబు అన్నారు. మంగళవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా జోగిపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించి పండ్లు, స్వీట్లు పంచి, ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసిన ఘనత మాజీ ప్రధాని ఇందిరా గాంధీకే దక్కిందని అన్నారు. దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. భూమి ఆకాశం ఉన్నన్ని రోజులు నిరుపేదల గుండెల్లో ఇందిరమ్మ పేరు చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త ఆమె ఇచ్చిన స్ఫూర్తిని చాటేలా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్దామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఆందోల్ శాసనసభ్యులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నాయకత్వంలో అందరం కలిసి పనిచేసే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో చందర్, వెంకటేశం పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రకాళీ మాతను దర్శించుకున్న పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : వరంగల్ పట్టణంలోని శ్రీ శక్తి స్వరూపిణి శ్రీ భద్రకాళీ అమ్మవారిని కార్తీక మాసాన్ని పురస్కరించుకొని తన మిత్రబృందంతో కలిసి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు నిర్వహించారు. కార్తీకమాసం అనేది అత్యంత పవిత్ర మాసమని ఈ సందర్భంగా పులి మామిడి రాజు అన్నారు. చంద్రుడు పూర్ణుడై ఏ నక్షత్రంలో ఉంటాడో, ఆ నక్షత్రం పేరు ఆ మాసానికి వస్తుందని, కృత్తికా నక్షత్రంలో చంద్రుడు పూర్ణుడై సంచరించుట వలన ఈ మాసానికి కార్తీక మాసమని, కార్తీక మాసమునకు సమానమైన మాసము, విష్ణుదేవునికంటే సమానమైన దేవుడు, వేదములకు సమానమైన శాస్త్రములు, గంగకంటే పుణ్యప్రథములైన తీర్థములు లేవన్నది పురాణ వచనమని, అందుకే కార్తీక మాసము అత్యంత పవిత్రమైనదని, చాలామంది భక్తులు శివాలయాలకు మరియు పవిత్రమైనటువంటి దేవస్థానాలకు వెళ్లి నియమ నిష్టలతో నది స్నానమాచరించి ప్రాతః కాల సమయంలో కానీ, సంధ్యా దీప సమయంలో కానీ దేవాలయ ఆలయ ప్రాంగణం నందు దీపాలను వెలిగించి ఆ కాంతి వెలుగులలో ఆ భగవంతున్ని ప్రార్థించినట్లయితే తమ యొక్క ఇష్ట కోరికలు నెరవేరుతాయని ఈ సందర్భంగా పులిమామిడి రాజు తెలియజేశారు. శ్రీ భద్రకాళీ అమ్మవారు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిని చల్లగా చూడాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మన ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ మరియు చిరకాల మిత్రులు మహేష్ కుమార్ గౌడ్, సతీష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొయ్యలను కాల్చవద్దు : మండల వ్యవసాయ అధికారి సతీష్



కోహెడ మేజర్ న్యూస్ :వరి కొయ్యలను కాల్చడం వలన తీవ్ర నష్టాలు కలుగుతాయని మండల వ్యవసాయ అధికారి సతీష్ అన్నారు. మంగళవారం మండలంలోని తంగళ్ళపల్లి, వరికోలు గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ఇతర పంట అవశేషాలను కాల్చడం వల్ల భూమి ఆరోగ్యం, పర్యావరణం, రైతుల ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. రైతులు పంట మిగుల్లను కాల్చకుండా ప్రకృతి పద్ధతులు అనుసరించాలని, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. పంట అవశేషాలను దహనం చేయడం వలన పోషకాల నష్టం, వాయుకాలుష్యం, కీటకాల పెరుగుదల, జీవవైవిధ్యం తగ్గడం, నీటి నిల్వ సామర్థ్యం తగ్గడం వంటి నష్టం వాటిల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు శివకుమార్, టి.ప్రణీత, రాకేష్, శ్రీధర్రెడ్డి, మహిపాల్రెడ్డి, రైతులు, గ్రామస్థులు , తదితరులు పాలొన్నారు.

# ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేయాలి సిపి .అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: బస చేయడానికి వచ్చే విదేశీయుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలనీ సిపి అనురాధ మంగళ వారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హోటల్, లాడ్జ్ , రిసార్ట్ లలో విదేశీ సందర్శకులు బస చేయడానికి వచ్చినప్పుడు వారి యొక్క వివరాలు ఎప్పుడు వచ్చారు, ఎందుకు వచ్చారు, ఎప్పుడు వెళుతున్నారు మొదలగు వివరాలను http://indianfrro.gov.in/fro/ FrommeC/portal లో తప్పకుండా నమోదు చేయాలనీ సూచించారు. విదేశీ సందర్శకుల బస వివరాలు నమోదు చేయని హోటల్స్, లాడ్జ్ ,రిసార్ట్స్ , బస చేసే ప్రదేశాల యాజమాన్యంపై 1946 విదేశీయుల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



రామాయంపేట మేజర్ న్యూస్: నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంగా మారిందని నందిగామ మాజీ సర్పంచ్ ఆకుల బాలయ్య అన్నారు. ఈ మేరకు నందిగామ గ్రామానికి చెందిన సంగు బాలరాజు 60,000 జలమంద రాజు 44,000,లు అలాగే ఖాసీంపూర్ గ్రామానికి చెందిన గుగులోత్ రాజు,కు 30,000లను ఆరోగ్యరీత్యా సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రనాయక్, మాజీ ఎంపిటిసి అంజిరెడ్డి, లింగస్వామి,గెల్లు రిషికేష్ యాదవ్,గెల్లు కుమార్ గెల్లు శ్రీశైలం, సంగు దుర్గయ్య, షేర్ల ప్రకాష్, విట్టల్, గోపాల్, కనకరాజు, సేవా,మైపాల్, చందర్, వికాస్,తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
ఈ క్రింది జోన్‌లలో పనిచేయుటకు విలేకరులు కావలెను. వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, చొరవవున్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడును.
కావలసిన సెంటర్లు
గుమ్మడిదల, అమీన్‌పూర్, కంది, సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, జహీరాబాద్, మునిపల్లి, మొగుడంపల్లి, నారాయణఖేడ్, సిర్గాపూర్, మానూర్, నాగలిగిద్ద, కంగ్టి, నిజాంపేట్, హత్నూర్, చౌటుకూరు, వట్‌పల్లి, ఝరాసంగం.
ఆసక్తి గల అభ్యర్థులు
సంప్రదించవలసిన ఫోన్ నెం. 9949922815
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత తొలి మహిళ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీమతి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరా గాంధీ భారతదేశ తొలి మహిళ ప్రధానిగా దేశానికి చేసిన సేవలను,పేదల సంక్షేమానికి ఆమె తెచ్చిన సంస్కరణలను కొనియాడారు.ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ,వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్అక్కర వేణి పోచయ్య నాయకులు గూడెల్లి శ్రీకాంత్,శరత్,బైర సంతోష్,నవీన్,శంకర్,ఐలయ్య,రమేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవ సభకు తరలిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

చేర్యాల/మేజర్ న్యూస్: వరంగల్ వేదికగా జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన విజయోత్సవ సభకు చేర్యాల పట్టణ కేంద్రం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నాడు రాహుల్ గాంధీ నాయకత్వంలో రైతు డిక్లరేషన్ ప్రకటించి నేడు ప్రజా పాలన వేదిక విజయోత్సవ సభ జరపడం జరుగుతుందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసి గత ప్రభుత్వ పాలనలో జరిగిన అక్రమాలను ఎండగట్టేందుకు ప్రజలందరికీ ఈ ప్రజా పాలన ద్వారా సంక్షేమ పథకాలు దక్కేలా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.





# ఆయుష్ శాఖ యోగ శిక్షకుడిగా : మద్దెల భరత్

రామాయంపేట మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన యోగ శిక్షకుల ఎంపిక ప్రక్రియలో భాగంగా రామాయంపేట ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలకు గానూ జాతీయస్థాయి యోగ ప్రదర్శనకారులు మద్దెల భరత్ ను యోగ శిక్షకునిగా నియమించారు.

ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ శాఖాపరమైన ఆదేశాలనుసారం యోగ విద్యను ప్రజలకు మరింత చేరువ చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రతిరోజు ఉదయం తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం యోగ విద్య విశిష్టతను గుర్తించి శిక్షకులను నియమించడం గొప్ప విషయం అన్నారు.

# 22న కాజీపల్లిలో ఉచిత కంటి పరీక్ష శిబిరం

## ఆర్ కె ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం కాజిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఈనెల 22వ తేదీన ఉదయం10 గంటలకు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఆర్వీఎం ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆర్ కె ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 22 నాడు కంటి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం 23వ తేదీన కంటి చూపు సరిగా లేని రోగులకు ఆర్వీఎం ఆసుపత్రి వద్ద కంటి ఆపరేషన్లు



నిర్వహించడం జరుగుతుందన్నారు. కంటి వైద్య శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.



# బాధ్యతలు స్వీకరించిన సిఐ రవీందర్ రెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ నూతన సిఐగా రవీందర్ రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... బొల్లారం మున్సిపాలిటీలో శాంతిభద్రతల స్థాపనకు కృషి చేస్తానని తెలిపారు. గతంలో సిఐ గా పని చేసిన ఏ.గంగాధర్ ఐజిపి కార్యాలయానికి బదిలీకి వెళ్ళారు. ఆయన స్థానంలో రవీందర్ రెడ్డి కంట్రోల్ రూమ్ నుంచి బొల్లారం సిఐగా బాధ్యతలు స్వీకరించారు. శాంతి భద్రతల స్థాపనలో తన వంతు కృషి చేస్తానని సిఐ రవీందర్ రెడ్డి తెలిపారు.

# మధుమేహ వ్యాధిపై అవగాహన కార్యక్రమం

సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్.ఎస్. ఎస్,ప్రభుత్వ వైద్య కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.సునీత అధ్యక్షతన మధుమేహ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య వక్తగా విచ్చేసిన ప్రభుత్వ వైద్య కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డా.దేశం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మధుమేహ వ్యాధికి గల కారణాలను,నియంత్రణ చర్యల గురించి వివరించారు. వంశపారంపర్యంగా ఆహారపు అలవాట్ల ద్వారా మధుమేహ వ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యాధి బారిన పడిన వారు అనేకమంది ఉన్నారని ముఖ్యంగా మనదేశంలో మధుమేహ వ్యాధి గ్రస్తుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుందని చెప్పారు.మధుమేహ వ్యాధి గ్రస్తులు రిఫైండ్ ఆహార పదార్థాలు, ఉడికించిన దుంపలు తినకూడదని సూచించారు.చక్కెరకు




బదులుగా తేనె,బెల్లం కూడా తినకూడదని తెలిపారు.సరియైన మందులు, దినచర్యలో మార్పులు తీసుకురావడం ద్వారా మధుమేహ వ్యాధిని నియంత్రించుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ స్నేహిక,మెడికల్ ఆఫీసర్ డా.జైపాల్,వైద్య విద్యార్థులు,ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారులు డా.ఎం.శ్రద్ధానందం, డా.కే.రాణి,డాక్టర్ డి.పుణ్యమ్మ,జి బాలకిషన్,హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ కన్వీనర్ కే.విశ్వనాథం ఇతర అధ్యాపకులు,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొగిల మహేష్ అరెస్ట్ అప్రజాస్వామికం

## -దళిత బందు రాష్ట్ర సలహాదారు దీటీ బాలనర్స్



బెజ్జంకి,సూర్యన్యూస్:వరంగల్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రమందజేసి విజ్ఞప్తి చేయడానికి ప్రయత్నించిన దళిత బంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొగిల మహేశ్ ను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని దళిత బందు రాష్ట్ర సలహాదారు దీటీ బాలనర్స్ మంగళవారం మండిపడ్డారు.అక్రమ అరెస్టులతో దళితుల ఆకాంక్షను అడ్డుకోలేరని వెంటనే లబ్దిదారులకు రెండవ విడత దళిత బంధు అందజేయాలని దీటీ బాలనర్స్ ప్రభుత్వాన్ని కోరారు.

# ఇంటింటి సర్వేను పరిశీలించిన డి ఎల్ పి ఓ అనిత



కొండాపూర్, మేజర్ న్యూస్: మండల పరిధిలోని శివన్న గూడెం గ్రామంలో ఇంటింటి కుల గణాన సర్వేను మంగళవారం డి ఎల్ పి ఓ అనిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో సుమారు 80 శాతం ఇంటింటి సర్వే పూర్తయిందని అన్నారు. అధికారులందరూ ఇంటి వద్దకే వెళ్లి కుటుంబ వివరాలను సేకరిస్తున్నారు. ఈ సర్వే ను పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలందరూ సర్వేకు పూర్తి సహకారం అందిస్తున్నందున సర్వే త్వరగా పూర్తవుతుందన్నారు. ఇంటి ఇంటి కులగనన సర్వే వల్ల కులాలవారీగా సామాజిక ఆర్థిక రాజకీయంగా వెనుకబడిన వారికి ఎంతో ఉపయోగ ఉంటుందన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ఈ సర్వేను ప్రామాణికంగా తీసుకొని ప్రజలకు చేర-వేయడానికి ఈజీగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్పి ఓ సహాయకులు సతీష్, గ్రామ కార్యదర్శి ప్రసన్న, మాజీ సర్పంచ్ వినోద్ నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్వే వివరాలపై డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ



జిన్నారం మేజర్ న్యూస్ : బొల్లారం మున్సిపాలిటీలో సమగ్ర కుటుంబ సర్వే ఈనెల 23 తో ముగుస్తుందని ఆర్వో నర్సింలు తెలిపారు.ఈ మే-రకు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో కలిసి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.సూపర్వైజర్లు సర్వేలో నమోదు చేసిన వివరాలను తప్పులు లేకుండా డేటా ఎంట్రీ ఆపరేటర్లకు అందించాలన్నారు.వివరాలను ఆన్లైన్లో ఏ విధంగా నమోదు చేయాలో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు మాస్టర్ ట్రైనర్ మహేందర్ శిక్షణ ఇచ్చారు. ఇప్పటివరకు మున్సిపాలిటీలో 7,325 కుటుంబాల సర్వే పూర్తయిందని, దాదాపు 40% శాతం సమగ్ర సర్వే జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నిర్మలారెడ్డి, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# వరి కొయ్యల వాడకంపై అవగాహన



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : ప్రస్తుతం ఆయా గ్రామాలలో రైతులు వరిధాన్యం పండించిన తర్వాత వరి కొయ్యలను ఎక్కువగా కాల్చివేస్తున్నారు. దీని వల్ల కలిగే లాభనష్టాలపై %×% మంగళవారం వ్యవసాయ శాఖ అధ్వర్యంలో శివాయపల్లి రైతువేదిక వద్ద వీడియోకాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ నిపుణులు డాక్టర్ ప్రభాకరెడ్డి రైతులకు అవగాహన కల్పించారు. వరికోయగా మిగిలిన కొయ్యలను కాల్చివేయడం వల్ల భూసారం దెబ్బతింటుందని. రైతులు వరికొయ్యలను కుళ్లింపచేయడంతో పాటు దానికి అందులోనే కలియదున్నడం వల్ల భూసారం పెరగడంతో పాటు పంటల దిగుబడి పెరుగుతుందని. రైతులు పంటమార్పిడి తప్పకుండా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓలు మమత, వినీత్, అఖిల్సుస్సేన్ తదితరులున్నారు.